# థర్డ్ మిల్ ఇన్స్టిట్యూట్

## చిన్న సమూహ నాయకత్వ గుర్తింపు

*అయితే యేసు వారియొద్దకు వచ్చి–పరలోకమందును భూమిమీదను నాకు సర్వాధికారము ఇయ్యబడియున్నది. కాబట్టి మీరు వెళ్లి, సమస్త జనులను శిష్యులనుగా చేయుడి; తండ్రియొక్కయు కుమారునియొక్కయు పరిశుద్ధాత్మయొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మమిచ్చుచు నేను మీకు ఏయే సంగతులను ఆజ్ఞాపించితినో వాటినన్నిటిని గైకొనవలెనని వారికి బోధించుడి. ఇదిగో నేను యుగసమాప్తి వరకు సదాకాలము మీతో కూడా ఉన్నానని వారితో చెప్పెను.* మత్తయి 28:18-20.

*ప్రతిమనుష్యుని క్రీస్తునందు సంపూర్ణునిగా చేసి ఆయనయెదుట నిలువబెట్టవలెనని, సమస్తవిధములైన జ్ఞానముతో మేము ప్రతిమనుష్యునికి బుద్ధిచెప్పుచు, ప్రతిమనుష్యునికి బోధించుచు, ఆయనను ప్రకటించుచున్నాము. అందునిమిత్తము నాలో బలముగా, కార్యసిద్ధికలుగజేయు ఆయన క్రియాశక్తిని బట్టి నేను పోరాడుచు ప్రయాసపడుచున్నాను.* కొలస్సయులకు 1:28-29.

*నేను నాటితిని, అపొల్లో నీళ్లు పోసెను, వృద్ధి కలుగజేసినవాడు దేవుడే.* 1 కొరింథీయులకు 3:6

భూమి మీద మనం చేయగల అతి గొప్ప పని ఇతరులను దేవునితో లోతైన సంబంధములోనికి నడిపించుట మరియు దేవుని గురించిన జ్ఞానములో వారు ఎదుగుటలో సహాయం చేయుట అయ్యున్నది. బైబిల్ అధ్యయనం మరియు ప్రార్థనలో చిన్న సమూహములను నడిపించుట ద్వారా, క్రీస్తునందు పరిపక్వతలోనికి ఎదుగుటలో ఇతర విశ్వాసులకు సహాయం చేయు విలువైన పనిలో మీరు పాలుపంచుకోవచ్చు.

## గుర్తింపులోని విషయములు:

**వాతావరణమును సిద్ధపరచుట** - ఆ వాతావరణములో నేర్చుకొనుట మరియు వ్యక్తిగతముగా పంచుకొనుటను ప్రోత్సహించండి.

**శ్రద్ధ చూపు సమాజమును సృష్టించుట** – మీ సమూహమును చక్కగా ప్రేమించి, వారు ఒకరినొకరు శ్రద్ధ వహించుకొను విధానమునకు మాదిరిగా ఉండండి.

**మీ ఉద్దేశ్యములను భద్రపరచుట** – ఇతరుల ఆత్మీయ ఎదుగుదల కొరకు మీ చిన్న సమూహ లక్ష్యముల విషయములో స్థిరముగాను, మారుటకు అనుగుణంగాను ఉండండి.

## చర్చాంశములు:

1. మీరెప్పుడైనా గొప్ప చిన్న సమూహములో పాలుపంచుకున్నారా? ఆ సమూహములో మంచి విషయం ఏమిటి?

2. సరిగా నడవని చిన్న సమూహములో మీరెప్పుడైనా పాలుపంచుకున్నారా? ఆ సమూహములో కష్టమైన విషయం ఏమిటి?

3. చిన్న సమూహములో అత్యంత ప్రాముఖ్యమైన విషయం ఏమైయున్నదని మీరు భావిస్తున్నారు (కొలస్సీ. 1:28-29ని పరిగణించండి)? చిన్న సమూహములో ఇంకా ఏమి ప్రాముఖ్యమైయున్నవో చర్చించండి.

4. చిన్న సమూహ నాయకునిలో ఏ లక్షణములు ప్రాముఖ్యమైయున్నవి (ఆత్మీయ లక్షణములు మరియు సామాజిక నైపుణ్యతలు రెంటినీ పరిగణించండి)? చిన్న సమూహ నాయకులుగా ఉండుటకు నిశ్చిత ఉత్తమ వ్యక్తిత్వం ఏదైనా ఉందా?

5. చాలామంది ఒక బోధకుడు చెప్పు మాటలు వినునప్పుడు కంటే ఒక అంశమును చర్చించునప్పుడు ఉత్తమమైన రీతిలో నేర్చుకుంటారు. మీ నేపథ్యములో ఇది వాస్తవమైయున్నదని మీరు అనుకొనుచున్నారా? మీరే ఎక్కువగా మాట్లాడుట కంటే మీ సమూహములో సంభాషణను ప్రోత్సహించుట మీకు కష్టమవుతుందని భావిస్తున్నారా? చర్చించండి.

6. చిన్న సమూహ సమయములో బైబిల్ అధ్యయనం, వ్యక్తిగతముగా పంచుకొనుట, మరియు ప్రార్థన భాగమైయున్నవి. ఇట్టి సంభాషణకు ఏ వాతావరణములు/స్థలములు సహాయకరముగా ఉంటాయి? ఏ వాతావరణములు దీనిని కష్టతరం చేస్తాయి?

7. **"ప్రార్థన, శ్రద్ధ, పంచుకొనుట"** నాయకత్వ మాదిరిని పరిగణించండి:
    a. **ప్రార్థన** – సమూహ సభ్యుల అవసరతల కొరకు మరియు వారి హృదయాలలో దేవుని కార్యము కొరకు తరచుగా ప్రార్థించండి.
    b. **శ్రద్ధ** – సమూహ సభ్యులతో సంబంధం కలిగియుండుటకు, సరియైన విధానములలో వారికి దేవుని ప్రేమను చూపుటకు ప్రయత్నము చేయండి.
    c. **పంచుకొనుట** – మీ సమూహము మిమ్మును తెలుసుకొనునట్లు మిమ్మును మీరు వ్యక్తపరచుకోండి. మీరు కలిగియున్న వ్యక్తిగత అనుభవాలను మరియు మీరు నేర్చుకొనుచున్న విషయములకు సంబంధ విషయములను పంచుకోండి.

    ఇది మీ నేపథ్యములో పనికి మాదిరిగా ఉందా? చర్చించండి. లేని యెడల, మీ నేపథ్యములో పని చేయుటకు ఈ మాదిరికి మీరు ఎలాంటి మార్పులు చేస్తారు?

8. ఒక సమూహములో బాహాటముగా పంచుకొనుటను మరియు బలమైన సమాజమును ఒక నాయకుడు ఎలా ప్రోత్సహించగలడు?

9. చిన్న సమూహ సభ కొరకు ఉత్తమమైన సమయ వ్యవధి ఎంత? ఎంత ఎక్కువ సమయం అవుతుంది?

10. కొన్ని చిన్న సమూహములు "ఐస్ బ్రేకర్"తో ఆరంభమవుతాయి (ప్రజలు ఎక్కువ సౌకర్యవంతముగా భావించుకొనుటలో మరియు/లేక అధ్యయన విషయముతో సంబంధం కలిగియుండుటలో సహాయపడు ఒక ఆట లేక ప్రశ్న). మీ అభిప్రాయం ప్రకారం, ఒక ఐస్ బ్రేకర్ మంచిదా లేక చెడ్డ ఆలోచనా? ఎందుకని?

11. కొన్ని సార్లు అవిశ్వాసులు లేక చాలా క్రొత్త విశ్వాసులు చిన్న సమూహ బైబిల్ అధ్యయనముకు హాజరవుతారు. ఒక అవిశ్వాసి పాలుపంచుకొనుట సంభాషణను ఏ విధంగా మార్చుతుంది? క్రొత్త విశ్వాసి హాజరుగుట సంభాషణను ఏ విధంగా మార్చుతుంది?

12. చిన్న సమూహములో కొన్ని కఠిన పరిస్థితులు తలెత్తుతాయి? మీ చిన్న సమూహములో స్వాగతించు వాతావరణం మరియు ఆత్మీయ ఎదుగుదలను ప్రోత్సహించు పరిస్థితులకు మీరు స్పందించు విధానములను చర్చించండి.
    a. ఆపులేకుండా మాట్లాడువాడు (ఒక వ్యక్తి సంభాషణకు ఆధిపత్యం వహిస్తాడు)
    b. మౌనం (ఎవరూ జవాబు ఇవ్వరు)
    c. తప్పు జవాబు
    d. సంభాషణను దారితప్పించు కష్టమైన ప్రశ్న
    e. మీకు జవాబిచ్చుటకు తెలియని ప్రశ్న
    f. "రాబిట్ ట్రైల్స్" (అంశము బయటకు పోవు సంభాషణలు)

**కార్యము చేయుటకు పిలుపు:**

1. ఈ కోర్సు సమయములో, మీ అధ్యయన సమూహమును నడిపించుటకు వంతులు తీసుకోండి. నడిపించుటకు అందరూ అవకాశం పొందిన తరువాత, ఏవి సక్రమంగా జరిగాయో చర్చించండి.

2. మీరు ఇప్పటికే చిన్న సమూహమును నడిపిస్తుంటే, ఈ సంభాషణలో నుండి మీరు ప్రయత్నించాలని కోరుతున్న 1-3 విషయములను ఎంపిక చేసుకోండి. అది ఎలా జరిగిందో మీ సమూహమునకు చెప్పండి.

## గుర్తింపు కొరకు అర్హత:

కోర్సులో ***చర్చించిన అంశముల*** వెలుగులో మరియు ***గుర్తింపు అంశములకు*** అనుగుణమైన రీతిలో విద్యార్థి ***ఆచరణలో పెట్టుటకు పిలుపును*** సరిగా పూర్తి చేసిన పిమ్మట ఫౌండేషన్స్ సర్టిఫికేట్ లో భాగముగా థర్డ్ మిల్ ఇన్స్టిట్యూట్ ఈ గుర్తింపును అందించాలి.